**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 27-04-2018.**

## <u>10వ నేషనల్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ అవార్డు (ఐపీ)-2018 పొందిన విజయవాడ సిబ్బందిని అభినందించిన నగర పోలీస్ కమీషనర్</u>

ఈ నకిలీ మందుల వ్యవహారానికి సంబంధించి జాన్సన్ & జాన్సన్ కంపెనీకి సంబంధించి ది.31.10.2017న వచ్చిన సమాచారంతో వెంటనే స్పందించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ఒన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి.కాశీ విశ్వనాథ్ మరియు టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, నకిలీ మందుల తయారీ దారులు, విక్రయ మరియు పంపిణీ దారులను అరెస్ట్ చేసి ఈ నకిలీ మందుల మూలాలు చేధించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ కేసును అన్ని కోణాల్లో క్షుణ్ణంగా పరిశోధించి దర్యాప్తు చేపట్టగా నకిలీ మందులకు సంబంధించి అనేక విషయాలు వెలుగు చూశాయి. జాన్సన్ & జాన్సన్ మల్టీ నేషన్ మందుల కంపెనీ అల్ట్రసెట్ అనే వారి బ్రాండు మందులను పోలీన నకిలీ మందులు దేశంలో అనేక ప్రాంతాల్లో చలామణిలో ఉన్నాయి. విజయవాడ నగరంలోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల వివిధ మెడికల్ షాపులలో సోదాలు చేసి జాన్సన్ & జాన్సన్ కంపెనీకి సంబంధించి నకిలీ మందుల తయారీ కేసులో విజయవాడ నుండి రూర్కివరకు వారి వ్యాపార రంగాని విస్తరించిన నకిలీ మందుల తయారీ ముఠాను మూలాలతో గుర్తించి రూ.5 కోట్ల విలువైన నకిలీ మందులు వాటిని తయారు చేయడానికి ఉపయోగించు వివిద యంత్రాలను విజయవాడ వన్‌టౌన్ పోలీసువారు సీజ్ చేయడం జరిగింది.

విజయవాడ నగర పోలీసులు నకిలీ మందుల మాఫియా ముఠాను ఛేదించి నందుకు గాను దేశంలోని ఉత్తమ పోలీస్ యూనిట్‌గా గుర్తించి ది.26.04.2018వ తేది న్యూఢిల్లీలో కేంద్రమంత్రి శ్రీ సురేష్ ప్రభు గారి చేతుల మీదుగా ఉత్తమ నేషనల్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ అవార్డును విజయవాడ నగర జాయింట్ పోలీస్ కమీషన్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ గారు మరియు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి.కాశీ విశ్వనాథ్ గారికి అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు ఈ అవార్డును అందుకున్న పోలీసు అధికారులు మరియు పోలీస్ సిబ్బందిని అభినందించి, మునుముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని ప్రోత్సహించడం జరిగింది.

--××--